22,794 మందికి 'జగనన్న తోడు'

- రూ.24.55 కోట్లు విడుదల
- 25,614 మందికి రూ.68.20 లక్షల వడ్డీ
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో 22,794 మంది లబ్ధిదారులకు జగనన్న తోడు పథకం కింద రూ.24.55 కోట్ల రుణం అందజేస్తున్నట్లు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. జగనన్న తోడు ఏడో విడత రుణాల పంపిణీ, లబ్ధిదారులకు వడ్డీ జమను వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లోకి మంగళవారం బటన్ నొక్కి జమ చేశారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వ ా ట ్ా డ ు ం త ూ తోపుడుబళ్లు, సంప్రదాయ వృత్తి కళాకారులు, ఫుట్‌పాత్ వ్యాపారులు, చిరు వ్యాపారాలు చేసుకుంటున్న 22,794 మందికి రూ.24.55 కోట్ల రుణంతో పాటు 25,614 మందికి రూ.68.20 లక్షల వడ్డీ జమ చేయనున్నట్లు తెలిపారు. చిరు వ్యాపారులు రుణాలు తీసుకుని సకాలంలో తిరిగి చెల్లించిన వారికి ఏటా మరో రూ.1,000 వంతున పెంచుతూ రూ.13వేల వరకు వడ్డీ లేని రుణాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం స్వయం ఉపాధికి దోహదపడుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు నమూనా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, కళింగ వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ అంధవరపు సూరిబాబు, పొందర కూరాకుల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆర్.హైమావతి, సుడా ఛైర్‌పర్సన్ ఆశాలత, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, ఎల్‌డిఎం ఎం.సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నమూనా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

జీడి రైతుల దుస్థితికి పాలకులదే పాపం

- క్వాలిటీ పప్పుకు ధర ఇవ్వడానికి ఇబ్బందేమిటి?
- పరిశ్రమలను అనుసంధానం చేసి ఎందుకు కొనుగోలు చేయరు?
- కాశీబుగ్గలో 28న 24 గంట నిరాహార దీక్ష
- ఎపి రైతుసంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు బి.తులసీదాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, పలాస

జీడి రైతుల ప్రస్తుత దుస్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమని ఎపి రైతుసంఘం పూర్వ అధ్యక్షులు బి.తులసీదాస్ విమర్శించారు. కాశీబుగ్గ సంతమైదానంలో జీడి రైతుసంఘం ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన మహా ధర్నాలో మాట్లాడారు. వ్యాపారులకు కొమ్ముకాసే విధానాలను పాలకులు అనుసరించడం వల్లే జీడి పంటకు గిట్టుబాటు ధర రాక వ్యాపారులు, దళారుల చేతిలో మోసం పోతున్నారని చెప్పారు. దేశంలో క్వాలిటీ జీడిపప్పు మనదేనని, రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు మద్దతు ధర ప్రకటించరని ప్రశ్నించారు. జీడి పంటను పరిశ్రమలకు అనుసంధానం చేసి కొనుగోలు చేయడానికి ఉన్న ఇబ్బందేమిటన్నారు. మోడీ ప్రభుత్వం జీడి పంటపై కక్ష కట్టిందని, అందులో భాగంగానే తీర ప్రాంతాల రైతులు, జీడి పంట విషయంలో నెంబర్ వన్‌గా ఉన్న కేరళ రైతులను నాశనం చేయాలని చూస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జీడి పిక్కలపై ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని ఐదు శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించడంతో ఆఫ్రికా దేశాల నుంచి దిగుమతులు వెల్లువెత్తడంతో, ఇక్కడి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. కేరళ ప్రభుత్వం నాలుగు జీడి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి జీడి ఉత్పత్తి, దిగుబడులు పెంచే విధానాలను అమలు చేస్తూ జీడి రైతులు, పరిశ్రమల అభివృద్ధి, కార్మికులకు భరోసానిస్తూ ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా జీడి కార్పొరేషన్ లేదా బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పలాస నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు జీడి పంటకు ప్రభుత్వం తరుపున రూ.వెయ్యి ఇవ్వాలంటూ ముఖమంత్రికి లేఖ రాసినా, ఆ డబ్బులూ రైతులకు ఇప్పించలేకపోయారని విమర్శించారు. జీడి రైతుల ఉద్యమం చినికిచినికి గాలివానలా మారే పరిస్థితిని తీసుకురావద్దని హితవు పలికారు. 80 కేజీల జీడిపిక్కల బస్తాకు రూ.16 వేల మద్దతు ధర ప్రకటించి, ఆర్‌బికెల ద్వారా వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కాశీబుగ్గలో ఈనెల 28న చేపట్టనున్న 24 గంటల నిరాహార దీక్షకు రైతులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ

జోరువానలో కొనసాగిన ధర్నా

ధర్నా ప్రారంభమైన అరగంట తర్వాత వర్షం మొదలైంది. కార్యక్రమానికి వచ్చిన రైతులు చెక్కు చెదరకుండా ధర్నాను కొనసాగించారు. జీడి రైతుల కష్టాలపై ప్రజా కళాకారులు కె.హేమసూదన్, కె.వినోద్, టి.లక్ష్మణ్, రమేష్ బృందం ఆలపించిన పలు గీతాలు రైతులను ఉత్తేజపరిచాయి.

ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?

ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ మద్దతు ధర కోసం మూడు నెలలుగా రైతులు ఆందోళనలు చేస్తున్నా, రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న జగన్మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. జీడి రైతులు ఐక్యంగా ఉండి మద్దతు ధర కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరముందన్నారు. మందస మండల నాయకులు మట్ట ఖగేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారులు, దళారులు ధర, తూకం రెండింటిలోనూ రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. జీడి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడానికి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడమే కారణమన్నారు. జీడి రైతుసంఘం నాయకులు కొర్ల హేమారావుచౌదరి మాట్లాడుతూ పిక్కల ధర పడిపోయినా, పప్పు ధర తగ్గకపోవడం వ్యాపారుల మాయాజాలమన్నారు. జనసేన నాయకులు దాసరి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం జీడి పంటకు మద్దతు ధర ప్రకటించకుండా రైతులు రోడ్డెక్కే పరిస్థితికి తీసుకొచ్చిందన్నారు.

మద్దతు ధర ఇచ్చే వరకు ఉద్యమం

ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు మాట్లాడుతూ జీడి పంటకు మద్దతు ధరపై మంత్రి అప్పలరాజును మహిళా రైతులు కలిస్తే, ఇతర పంటలు వేసుకుంటే ఆదాయం వస్తుందంటూ ఉచిత సలహాలు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. మంత్రికి రానున్న రోజుల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. జీడిపంటకు మద్దతు ధర, ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయడంతో పాటు అన్ని పంటలకు మద్దతు ధర ఇచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జీడి రైతుసంఘం కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, కార్యదర్శి ఎన్.గణపతి, రైతు కూలీ సంఘం నాయకులు ఎం.రామారావు, వి.మాధవరావు, టెక్కలి రైతాంగ సాధన సమితి నాయకులు దాసరి శ్రీరాములు, రైతు సంఘం నాయకులు సిహెచ్.వెంకటరమణ, జీడి రైతు సంఘం నాయకులు రామారావు, ఎస్.కాంతారావు, బి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ అంబటి రామకష్ణ, మహిళా సంఘం నాయకులు బొడ్డు రమాదేవి, కుసుమ, మాజీ జెడ్‌పిటిసిలు తదితరులు సంఘీభావం తెలిపారు.

పాల్గొన్న జీడి రైతులు

అందుబాటు ధరలకు ఎంఐజి ఇళ్ల స్థలాలు

జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్

ప్రజాశక్తి - పలాస, ఇచ్ఛాపురం

ప్రజలకు, ఉద్యోగులకు అందుబాటు ధరల్లో ఎంఐజి ఇళ్ల స్థలాలను సిద్ధం చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తెలిపారు. ఉద్యోగులకు 20శాతం ప్రభుత్వ రాయితీతో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. మండలంలోని బొడ్డపాడు రెవెన్యూ పరిధిలోని 152 ఎకరాల్లో ఎంఐజి లేఅవుట్ల స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐజి క్వార్టర్స్ ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి లభించిందని, త్వరలో టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఈలోగా ఈ ప్రాంతంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఇందుకోసం ఏజెన్సీకి అప్పగిస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారికి సమీపంలోని టిడ్కో ఇళ్లకు ఎంఐజి స్థలాలను అనుసంధానించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సుడా విసికి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎంఐజి ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేందుకు స్కీమ్‌లు ఉన్నాయని, అందుబాటు ధరలకు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సుడా ఆధీనంలోని ఎంఐజి స్థలాలు 150, 200, 240 చదరపు అడుగుల్లో లభ్యమవుతాయని, 40 నుంచి 80 అడుగుల రహదారులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అన్ని ఇళ్ల స్థలాలకు బిటి, సిసి రోడ్లు, కాలువలు, ఫుట్‌పాత్‌లు, మంచినీటి సరఫరా లైన్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిదీపాలు, పార్కు, క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట ప్లానింగ్ అధికారి రామ్మోహన్, సహాయ ప్లానింగ్ అధికారి కిశోర్ కుమార్, తహశీల్దార్ ఎల్.మధుసూదనరావు ఉన్నారు.

ఇచ్ఛాపురం : రికార్డులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ నవీన్

రీ సర్వే వేగవంతం చేయాలి

ఇచ్ఛాపురంలో సాగుతున్న రీ సర్వేను జెసి నవీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో 28 గ్రామాల్లో ఇప్పటికి 18 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని, దీనిపై రైతులు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు చేస్తున్నారని సిబ్బందిపై మండిపడ్డారు. రీ సర్వేలో నిర్లక్ష్యం వహించకుండా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. చెరువులు, ప్రభుత్వ భూములను సర్వే చేస్తున్న విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. రీ సర్వేను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మీనాదేవి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జోరు వానలోనూ 'ఆశా'ల ఆందోళన

- పని భారం తగ్గించాలి
- సంబంధం లేని పనులు అప్పగించవద్దు
- ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పని భారాన్ని తగ్గించాలని, సంబంధం లేని పనులు చేయించవద్దని, అధికారుల బెదిరింపులు, వేధింపులు ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన ఆశావర్కర్లు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఉదయం నుంచీ కురుస్తున్న వర్షాన్ని, ధర్నాకు వెళ్తే మెమోలు జారీ చేస్తామన్న అధికారుల బెదిరింపులను సైతం లెక్కచేయక ఆశావర్కర్లు పెద్దసంఖ్యలో ధర్నాకు తరలివచ్చారు. సమస్యలు పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేస్తూ వర్షంలోనూ తమ ఆందోళనను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.నాగమణి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.ధనలక్ష్మి, జి.అమరావతి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలతో వారి విధులతో సంబంధం లేని పనులు చేయించడం ఆపాలని డిమాండ్ చేశారు. ఆశాలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, సిబ్బంది చేయాల్సిన అనేక రకాల పనులను వారితోనే చేయిస్తున్నారని చెప్పారు. పనిభారం తగ్గించి, ఆన్‌లైన్ బాధ్యత నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలకు ఆన్‌లైన్ పనులు అప్పగిస్తున్నారని, యాప్‌ల నిర్వహణ తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పనిచేయని సెల్‌ఫోన్లలో 14 రకాల యాప్‌లను డౌన్‌లోడ్ చేయాలనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. లాగిన్, లాగౌట్ సమయాలను నిర్దేశించి వేధించడం తగదన్నారు. ఆన్‌లైన్ పనులతో పాటు సొంత డబ్బులతో 26 రకాల రికార్డులను నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఆన్‌లైన్‌తో పాటు రికార్డు పనులు చేయిస్తున్నారని, వాటిని తక్షణమే ఆపి ఏదో ఒక పనికి మాత్రమే పరిమితం చేయాలన్నారు. మరోవైపు అధికారుల బెదిరింపులు, వేధింపులు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని, తక్షణమే వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ పనులు చేయించాలనుకుంటే నాణ్యమైన సెల్‌ఫోన్లను, 4జి సిమ్స్ ఇవ్వాలని, మొబైల్ యాప్‌ల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. ఆశా వర్కర్స్ మరణిస్తే రూ.10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షికి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు డి.దమయంతి, జి.పార్వతి, కె.అన్నపూర్ణ, ఎస్.సుధ, పి.ధనలక్ష్మి, ఎస్.గౌరమ్మ, ఆర్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు

విస్తారంగా వర్షాలు

- రాష్ట్రంలోనే అత్యధికంగా పలాసలో 85 మి.మీ వర్షం
- ఉధృతంగా ప్రవహిస్తున్న వరహాల గెడ్డ
- సంతబొమ్మాళిలో కూలిన పాఠశాల ప్రహరీ
- మరో రెండు రోజులు పాటు వర్షాలు : వాతావరణశాఖ
- జోరందుకోనున్న వ్యవసాయ పనులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, పలాస, నౌపడ

జిల్లాలో మంగళవారం పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జిల్లావ్యాప్తంగా రోజంతా వర్షం పడుతూనే ఉంది. పలాసలో అత్యధికంగా 85 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రాష్ట్రంలోనే అత్యధిక వర్షం పడిన ప్రాంతంగా నమోదైంది. వజ్రపుకొత్తూరులో 63.25 మి.మీ, పాతపట్నంలో 59.75 మి.మీ వర్షం కురిసింది. టెక్కలి మండలం రావివలసలో 34 మి.మీ, హిరమండలం గొట్టాబ్యారేజీ ప్రాంతంలో 25.5 మి.మీ, ఎల్ఎన్‌పేటలో 25.25 మి.మీ, కొత్తూరులో 25 మి.మీ వర్షం కురిసింది. ఎచ్చెర్లలో 23.75 మి.మీ, గార మండలం కళింగపట్నంలో 23.5 మి.మీ, మెళియాపుట్టిలో 22.25మి.మీ వర్షపాతం నమోదైంది. సంతబొమ్మాళి, రణస్థలం మండలం పైడిభీమవరంలో 20.5 మి.మీ వర్షం పడింది. జి.సిగడాంలో 19.75 మి.మీ, రణస్థలం మండలం గరికిపాలెంలో 18.5 మి.మీ, ఎల్ఎన్‌పేట మండలం కోవిలాంలో 17 మి.మీ, లావేరు మండలం తామాడలో 16.5 మి.మీ వర్షం కురిసింది. బూర్జ మండలం కొల్లివలస, గార మండలం తూలుగులో 16.25 మి.మీ చొప్పున వర్షపాతం నమోదైంది. వాయువ్య బంగాళాఖాతంలో రాగల 24 గంటల్లో సైక్లోనిక్ సర్క్యులేషన్ ఏర్పడే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని సూచించింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో వాతావరణం వ్యవసాయానికి కొంతమేర అనుకూలంగా మారింది. ప్రస్తుత ఖరీఫ్‌లో 3,98,750 ఎకరాల్లో వరి వేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా ఇప్పటివరకు సుమారు 1,19,865 వేల ఎకరాల్లో వరకు విత్తనాలు వేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలతో వ్యవసాయ పనులు జోరందుకునే అవకాశాలు ఉన్నాయని చెప్తున్నారు.

నౌపడ : యామాలపేట పాఠశాలలో కూలిన ప్రహరీ

పలాస : ఉధృతంగా ప్రవహిస్తున్న వరహాల గెడ్డ

ఉధృతంగా ప్రవహిస్తున్న వరహాల గెడ్డ

పలాస కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కుండపోత వర్షం కురిసింది. జంట పట్టణాల్లో వర్షపు నీరు రోడ్లపై ప్రవహించింది. మురుగు కాలువల్లోని చెత్తాచెదారం రోడ్డు పైకి రావడంతో మున్సిపల్ సిబ్బంది తొలగించారు. మండలంలోని లొత్తూరు గిరిజన కొండలపై కురిసిన భారీ వర్షానికి చెరువులు, వాగులు వరద నీటితో నిండిపోయాయి. వరహాలగెడ్డ ఉధృతంగా ప్రవహించింది. పంట పొలాల్లో నీరు నిలిచిపోయింది. కిష్టుపురం అండర్ పాసేజ్ వరద నీరు వచ్చి చేరడంతో ప్రయాణికులు, ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు.

కూలిన పాఠశాల ప్రహరీ

సంతబొమ్మాళి మండలం యామాలపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ గోడ వర్షానికి కుప్పకూలిపోయింది. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో విద్యార్థులు పాఠశాల గదిలో చదువుకుంటున్నారు. విద్యార్థులు ఆటలు ఆడే సమయంలో ప్రహరీ కూలకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రెండేళ్ల కిందట నాడు-నేడుకింద రూ.25 లక్షలకు పైగా నిధులతో ఈ పాఠశాలలో పనులు చేపట్టారు. రెండు రోజులుగా కురుస్తున్న చిన్నపాటి వర్షానికి ప్రహరీ కూలిపోవడంతో ఈ పాఠశాలలో చేపట్టిన పనుల నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైన అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాలనలో విప్లవాత్మక మార్పులు

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజాశక్తి - బూర్జ

దేశ చరిత్రలోనే పాలనలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని ఉప్పినివలసలో సుమారు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో సిబ్బంది అందిస్తున్న సేవలు, అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అనే అంశాలపై ఆరా తీశారు. సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను గ్రామస్తులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. రైతులకు ఆధునిక పద్ధతిలో సాగుపై అవగాహన కల్పించేలా చొరవ చూపాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా అన్నిరకాల ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటికే వచ్చాయన్నారు. సచివాలయాల వల్ల ప్రతి సంక్షేమ పథకం అర్హత గల ప్రతి ఒక్కరికీ నిజాయితీగా దక్కుతున్నాయన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఎపి నిలిచిందని చెప్పారు. జల్ జీవన్ మిషన్ ద్వారా మండలంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బెజ్జిపురం రామారావు, వైస్ ఎంపిపి బుడుమూరు సూర్యారావు, ఎంపిపి ప్రతినిధి కె.నాగేశ్వరరావు, కరణం కృష్ణంనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, వైస్ సర్పంచ్ కరణం అనిత్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సీతారాం

అర్హుల ముంగిటకే పథకాలు

రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - పలాస

ప్రభుత్వం అందిస్తున్న పథకాల కోసం కార్యాలయాలు, నాయకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, అర్హులైన లబ్ధిదారుల ముంగిటకే పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని గురుదాసుపురం పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ వారి గడప వద్దకే ప్రభుత్వ పథకం అందించేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. ఏ ఒక్కరూ ఇబ్బందులు పడకూడదని, అందుకే ప్రతి ఇంటికీ వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. గత పాలకులు ఓట్ల సమయంలోనే ఇంటి ముందుకు వచ్చే వారని, వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రతి విషయంలో మీ ఇంటి ముందుకు వస్తున్నామన్నారు. సచివాలయం ద్వారా స్థానిక పరిపాలన, వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా మీ ఇంటికే తెచ్చామన్నారు. గతంలో పింఛను కోసం వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లి పడిగాపులు కాసే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వాలంటీర్లు ఒకటో తేదీన ఉదయానికి ఇంటి తలుపు తట్టి ఇస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, వైసిపి నాయకులు పందిరి రామారావు, సొర్ర రామారావు, సొర్ర కామేశ్వరరావు, గొరకల షణ్ముఖ రావు, మచ్చ ధనరాజ్, సర్పంచ్‌లు తామాడ మదన్, సైని దేశయ్య, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి సొర్ర తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ శ్రీకాకుళం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో
E.A.1412021 in EP 36/2019 in O.S 45/2000

Between:-
గురుగుబెల్లి మోహనకృష్ణ --పిటీషనరు(DHR)
And:
గురుగుబెల్లి సూర్యనారాయణ (డైడ్) వగైరాలు --రెస్పాడెంటు(JDRS)

To,
4. గురుగుబెల్లి చిరంజీవి S/o లేటు జగన్నాథం.
5. పైడి ధనలక్ష్మి W/o శ్రీనివాసులు జన ఇద్దరు సా॥ ఫరీదుపేట గ్రామం&పోస్టు, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా.

ఈ నెం DHR Final Decree Schedule దాఖలలో Commission Plan లో చూపించిన ఆకుపచ్చ రంగులో గల 'A' ఆస్తులు అప్పగించమని కోరుతూ పైనెంబరు అమలు దాఖలు చేసి నందున ఇందు విషయమై మీకుగల ఆక్షేపనలు తే॥ 09-08-2023 దీన ఉ॥ 10.30 గం॥లకు స్వయంగా కాని లాయర్ ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు Ex-parte తీర్మాణం జరుగునని ఇందు మూలంగా తెలుసుకొనవలెను.

డి.సరళకుమారి
పిటీషనర్ తరపు న్యాయవాది,
శ్రీకాకుళం,
ఫోన్: 8247600229.

జెండా ఊపి ప్రారంభిస్తున్న అచ్చెన్నాయుడు

నరసన్నపేటలో టిడిపి బస్సు యాత్ర

ప్రజాశక్తి- నరసన్నపేట

మండలంలోని మడపాం వద్ద తెలుగు దేశం పార్టీ భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్రను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సారథ్యంలో దేవాది, మాకివలస, మబగాం, వనితమండలం గ్రామాల మీదుగా కొనసాగింది, టిడిపి హయాంలో నిర్మించిన వనితమండలం బ్రిడ్జి వద్ద సెల్ఫీ తీసుకుని పరిశీలించారు. అక్కడ నుంచి ఈదులవలస మీదుగా నరసన్నపేట చేరుకొని జట్టుకళాశీల భవనం వద్ద ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. జోరుగా వర్షం పడుతున్నా లెక్కచేయకుండా బైక్‌లపై హుషారుగా ముందుకు సాగారు. కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పురుషోత్తంనాయుడు

అప్పారావు ఆశయ సాధనకు కృషి

ఎన్‌జిఒ రాష్ట్ర ఉపాధ్యక్షులు పురుషోత్తంనాయుడు

ఆమదాలవలస : కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ చాపర అప్పారావు ఆశయాలను కొనసాగిద్దామని ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు అన్నారు. పట్టణంలోని ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యాన అప్పారావు 27వ వర్ధంతి సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక చట్టాలపైన పోరాట స్ఫూర్తి కలిగి కార్మిక ఐక్యత కోసం పాటు పడిన అప్పారావు కార్మిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నేడు కార్మిక ఉద్యోగ సంఘాలు ఎన్నో రాయితీలు హక్కులు అనుభవిస్తున్నారంటే ఆనాటి కామ్రేడ్ అప్పారావు లాంటి వ్యక్తులు సాగించిన ఉద్యమ పోరాట ఫలితమేనని అన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వి.నరసింహులు, సనపల అన్నాజీరావు, నూకరాజు, పాతిన గడ్డయ్య, సువ్వారి అనిల్, సీపాన వెంకటరావు, బుడుమూరు శ్రీనివాసరావు, జల్లు తిరుపతిరావు, పివిఎస్ మాస్టారు, అన్నెపు భాస్కరరావు, చింతాడ సత్యం పాల్గొన్నారు.

నేషనల్ స్కాలర్‌షిప్‌ల మెరిట్ కార్డుల జారీ

శ్రీకాకుళం అర్బన్ : జాతీయ ఉపకార వేతనాలు పొందేందుకు ఈ ఏడాది ఫిబ్రవరి 5న నిర్వహించిన పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు మెరిట్ కార్డులను ప్రభుత్వం విడుదల చేసిందని, జిల్లా విద్యాశాకాధికారి కార్యాలయంలో ఈ కార్డులు అందుబాటులో ఉన్నట్టు డిఇఒ కార్యాలయం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ విద్యాశాఖ నుంచి జారీ అయిన ఈ కార్డులను పొందడానికి కార్యాలయ వేళల్లో సంప్రదించాలని కోరారు. నేషనల్ స్కాలర్ షిప్‌ల పోర్టల్ ఓపెన్ అయ్యే సమయంలో విద్యార్థులు జాతీయ బ్యాంకు ఖాతా తల్లిదండ్రులో జాయింగ్ అకౌంట్ కలిగి ఉండాలన్నారు. విద్యార్థి, తండ్రి పేర్లు, పుట్టిన తేదీ మెరిట్ కార్డులో ముద్రించిన విధంగా మాత్రమే ఆధార్ కార్డులోనూ బ్యాంకు పాస్ పుస్తకంలోనూ ఒక్క అక్షరమూ తేడాలేకుండా ఉండేలా సరిచూసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు.

'జగనన్న సురక్ష'తో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి- బూర్జ

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పరిపాలన యావత్తు దేశానికి ఆదర్శవంతంగా నిలుస్తుందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కాళ్లపర్తి, ఉప్పినివలస గ్రామల్లో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేరుగా పరిష్కరించేందుకే ప్రభుత్వం జగన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అన్నారు. గతంలో ప్రజా సమస్యలు, అవసరాలు తీరాలంటే ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరిగితే గాని సమస్యలు పరిష్కారం అయ్యేవికావన్నారు. కానీ, బెటర్ ఫర్ ది చేంజ్ గా భావించి మొట్ట మొదటిసారి ఏ ప్రభుత్వమూ తలపెట్టలేని విధంగా వాలంటీర్లు, అధికారులు ప్రజల ఇంటివద్దకు వెళ్లి వారికి అవసరమైన ధ్రువపత్రాలను, సంక్షేమ పథకాలను అందించడానికి తక్షణ చర్యలకు జగనన్న చేస్తున్న ప్రయత్నం చరిత్రలో నిలుస్తుందని అన్నారు. అనంతరం 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్‌పిటిసి బి.రామారావు, వైస్ ఎంపిపిలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణం నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, డిసిసిబి డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, మండల పార్టీ కన్వీనర్ పార్టీ కన్వీనర్ వెంకటరావు, సర్పంచ్ బిర్లంగి వరహాల నాయుడు పాల్గొన్నారు.

మోసకారి చంద్రబాబు

శ్రీకాకుళం అర్బన్ : ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పక్కన పెట్టి ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని, మళ్లీ ఎన్నికలు వస్తున్నాయని ప్రజల మధ్యకు వచ్చి అనేక హామీలు ఇచ్చి మరోసారి మోసానికి సిద్ధమవుతున్నారని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. నగరంలోని పెద్దరెల్లి వీధి, కంపోస్టు కాలనీ, శ్రీకాకుళం మండలం మండలం సింగుపురం, గార మండలం నిజామాబాద్ గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్షలో పాల్గొన్నారు. ఈ మేరకు 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి.శంకరరావు, ఎంపిపి గొంగు రఘురాం, ఎఎంసి చైర్మన్ ముకళ్ల తాతబాబు, సర్పంచ్ గుండ ఆదిత్యానాయుడు, తహశీల్దార్ వెంకటరావు పాల్గొన్నారు.

లావేరు : మండలంలోని లావేటిపాలెం-2లో నిర్వహించిన జగనన్న సురక్షలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు, ఎంపిడిఒ కుప్పలి సురేష్ కుమార్, తహశీల్దార్ సాధు దిలీప్ చక్రవర్తి పాల్గొన్నారు.

కొత్తూరు : మండలంలోని కుంటిభద్ర సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి కె.భాగ్యవతి, పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఎంపిడిఒ ఎం.పావని, సర్పంచ్‌లు పి.సాధుబాబు, కె.రత్నాలు పాల్గొన్నారు.

పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని నర్సిపురం, శ్రీనివాస్ నగర్‌లో నిర్వహించిన జగనన్న సురక్షలో చైర్మన్ బల్ల గిరిబాబు పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీర్ భవానీశంకర్, కౌన్సిలర్లు దుర్గాశంకర్ పండా, బెల్లాల శ్రీనివాసరావు, కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, టిపిఒ సీతారాం పాల్గొన్నారు.

మండలంలోని కేదారిపురం సచివాలయం నిర్వహించిన జగనన్న సురక్షలో ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు, డిటి లక్ష్మీనారాయణ, పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, సర్పంచ్ బోడసింగి ధనుంజయ లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు.

ఇచ్ఛాపురం : మున్సిపాలిటీలోని గొల్లవీధి మండం వద్ద నిర్వహించిన జనగన్న సురక్షలో చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు లాభాల స్వర్ణమని, ఉలలా భారతీదివ్య పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కాళ్ల జయదేవ్, కాల్ల దిలీప్, శాలిన గాంధీ, ప్రకాశరావుపట్నాక్, బుచ్చ జగన్ పాల్గొన్నారు.

నందిగాం : సంక్షేమ పథకాలపై గ్రామాల్లో తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్న ప్రతిపక్ష నాయకులను వైసిపి నాయకులు నిలదీయాలని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పిలుపునిచ్చారు. మండలంలోని బెజ్జిపల్లిలో నిర్వహించిన జగనన్న సురక్షలో పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, సర్పంచ్ తమిరి రాజు, ఎంపిటిసి బర్నాన బాలకృష్ణ, దిమిలాడ పిఎసిఎస్ అధ్యక్షులు బాలక మధుసూదనరావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు మాదిన గోపాలకృష్ణ, సర్పంచ్ ప్రతినిధి కూను సత్యం, తహశీల్దార్ వై.పద్మావతి, ఇఒపిఆర్‌డి రాజారావు, దీనబందిపురం సర్పంచ్ మడపాల సంజీవరావు పాల్గొన్నారు.

జలుమూరు: మండలంలోని గొటివాడ, అక్కురాడ సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్షలో వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు ధర్మాన పద్మప్రియ పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి సమన్వయకర్త కనుసు సీతారాం, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్మోహనరావు, తహశీల్దార్ బి.సత్యం, ఎంపిడిఒ ఎల్.వి.అప్పారావు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలోని రాపాకలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఎంపిపి కిల్లి ఉషారాణి, జెడ్‌పిటిసి లోలుగు కాంతారావులు పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కొంచాడ గిరిబాబు, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, వైసిపి మండల అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునీల్ కుమార్, ఎంపిటిసి చింత రమణమ్మ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : మండలంలోని పాలతలగాంలో నిర్వహించిన జనగన్న సురక్షలో సర్పంచ్ అప్పన్న పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి అట్టాడ అప్పలనాయుడు, ఎంపిడిఒ ప్రేమలీల, వైస్ ఎంపిపి ప్రతినిధి నక్క భీమారావు, డిటి వి.ప్రవీణ్‌కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షులు చింతాడ రమణమ్మ, నక్కిట్ల నరేష్ పాల్గొన్నారు.

నరసన్నపేట : స్థానిక నాలుగో సచివాలయం వద్ద నిర్వహించిన జనన్న సురక్షలో పోలాకి జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య పాల్గొని లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మరళి, జెడ్‌పిటిసి చింతు పార్వతి, రామారావు, సర్పంచ్ బి.శంకర్, రాజాపు అప్పన్న, సురంగి నరసింగరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని మర్రిపాడులో నిర్వహించిన జగనన్న సురక్షలో తహశీల్దార్ పి.సరోజని పాల్గొని వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్, ఇఒపిఆర్‌డి తారకేశరి, ఎపిఒ రవి, ఎపిఎం లలిత పాల్గొన్నారు.

పలాస : ధ్రువపత్రాన్ని అందజేస్తున్న చైర్మన్ గిరిబాబు

పొందూరు : ధ్రువపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

శ్రీకాకుళం అర్బన్ : ధ్రువపత్రాన్ని అందజేస్తున్న మంత్రి ధర్మాన

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

సమావేశం మాట్లాడుతున్న ఎల్లయ్య

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఐక్య పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని, దీనికి సిద్ధం కావాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొల్లి ఎల్లయ్య పిలుపునిచ్చారు. సిఐటియు కార్యాలయంలో టెక్కలి మండలం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు డి.మల్లేష్ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1934లో నెల్లూరు జిల్లా అలగానిపాడులో అమరజీవి మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుంచి నేటి వరకు పలు శాఖలుగా విస్తరించి దేశంలో కోటికి పైగా సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంఘంగా ఎదిగిందన్నారు. వ్యవసాయ కార్మికులకు చేతినిండా పని కల్పించి పనికి తగ్గ కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు మౌలిక సమస్యలైన అందరికీ ఉపాధి, ఇళ్లు, సాగు భూమి, సమానత్వం, సామాజిక న్యాయం, ఆహార భద్రత, విద్య, వైద్యం తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పేరుతో ప్రకటించిన పథకాలతో పాటు అర్హులైన పేదలందరికీ మూడు ఎకరాలు భూమి పంపిణీ చేయాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. జాబ్‌కార్డుదారులందరికీ 200 రోజులు పని కల్పించాలని, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా డి.నీలవేణి, బి.మల్లేష్, మరో పది మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రవి, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- టెక్కలి

పాఠశాలల్లో చదువుకున్న స్థాయి నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఎస్ఐ ఎల్.రామకృష్ణ అన్నారు. స్థానిక రవీంద్ర భారతి పాఠశాల్లో మంగళవారం 'బాధ్యతలు అప్పగించుట' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ తమ సంస్థ చేపడుతున్న పలు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఎంపికైన విద్యార్థుల జేబులకు బ్యాడ్జీలు పెట్టారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాడ్జి పెడుతున్న ఎస్ఐ రామకృష్ణ

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

జగన్ పాలనలో రక్షణ కరువు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హత్యలు, అత్యాచారాలు, రౌడీల ఆగడాలు, గంజాయి ముఠాల చర్యలు పెచ్చు మీరాయని, శాంతిభద్రతలు క్షీణించినా ప్రభుత్వం, పోలీసు యాంత్రాంగం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో బిసి సెల్ సోషల్ మీడియా అధ్యక్షులు బుక్కా యుగంధర్ ఆధ్వర్యాన బాపట్ల జిల్లా ఉప్పలవారిపాలెంలో హత్యకు గురైన అమర్నాథ్ గౌడ్ సంస్మరణసభ మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సీర రమణయ్య, రాగోలు ఎంపిటిసి బలగ చెంగళరావు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కలగ జగదీష్, జిల్లా అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె.బాబు పాల్గొన్నారు.

విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు

చింతాడ రవి

ఆమదాలవలస : విద్య రంగంలో ప్రభుత్వం ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చి ఉత్తమ ఫలితాలు సాధించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి నిదర్శనమని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ అన్నారు. పట్టణంలోని జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. భవిష్యత్ తరాలకు అందజేయగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమే అని, నమ్మి విద్యారంగంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని అన్నారు.

ఉమెన్‌చాందీ మృతికి సంతాపం

టెక్కలి : కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమెన్‌చాందీ మృతిపై టెక్కలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేడాడ పరమేశ్వరరావు, కోత మధుసూదనరావులు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడని, 12 సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి, రెండుసార్లు కేరళ ముఖ్యమంత్రిగా సేవలందించిన చాందీ సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో చింతాడ దిలిప్, పొట్నూరు ఆనందరావు, ధర్మారావు శాసుమహంతి ఉన్నారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న తిలక్

'మధ్యాహ్న భోజనం' పరిశీలన

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని బెజ్జిపల్లి ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపిపి నడుపూరు శ్రీరామూర్తిలు మంగళవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పూర్తిస్థాయిలో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని వంట కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫాల్గుణరావు, సర్పంచ్‌లు తమిరి రాజు, మడపాల సంజీవరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బాలక మధుసూదనరావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు మాదిన గోపాలకృష్ణ, మండల జెసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, ఎంపిటిసి బార్నాన బాలకృష్ణ, అంబోడి విష్ణు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న ఆర్‌డిఒ సీతారామ్మూర్తి

ఓటర్ల సర్వేకు సహకరించాలి

పలాస : ఈ నెల 21 నుంచి అక్టోబరు 20 వరకు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల సర్వే నిర్వహిస్తామని, దీనికి అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని ఆర్‌డిఒ సీతారామ్మూర్తి అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పార్టీల నాయకులతో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమిస్తామని అన్నారు. అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలిస్తారని తెలిపారు. ఓటర్లు ఒకే ఇంటిలో నివాసం ఉంటున్నారా? లేదా? వేర్వే ప్రాంతాల్లో నివాసముంటున్నారా? తెలుసుకొని సరి చేస్తామని అన్నారు. 18 ఏళ్లు నిండి చదువుకుంటున్న విద్యార్థులకు ఓటరుగా నమోదు చేయాలన్నారు. మండలాల వారిగా సర్వే నిర్వహిస్తూ వారం వారం సమావేశాలు ఏర్పాటు చేసి వాటిపై సమీక్షిస్తామన్నారు. సమావేశంలో తహశీల్దార్ మధుసూదనరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు సింహాచలం, టిడిపి నాయకులు విఠల్‌రావు, బడ్డ నాగరాజు, జనసేన నాయకులు కూన కృష్ణారావు, బిజెపి నాయకులు ధర్మారావు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవి, శివశంకర్

ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

రైల్వే ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని టిడిపి నాయకుడు లంక నాగరాజు కోరారు. డిఆర్‌ఎం రైల్వే డివిజనల్ మేనేజర్ అనూప్ కుమార్ సత్పతి పర్యటనలో భాగంగా గుణుపూర్ వెళ్లి తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం రోడ్డు స్టేషన్‌లో రైలు నిలిచిన సందర్భంగా మంగళవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు రైల్వే సమస్యలను తమ దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారని నాగరాజు డిఆర్‌ఎంకు వివరించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మెట్టక్కివలస వైపు ఉన్న గూడ్స్ షెడ్ అవతలి రోడ్డు వరకు పొడిగించాలన్నారు. ప్లాట్‌ఫామ్‌పై పూర్తిస్థాయిలో పైకప్పు లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు ఎండి, వానకు తడిసి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని డిఆర్‌ఎం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం నాగరాజు ఆధ్వర్యాన రైల్వే స్టేషన్ పరిధిలోని షాపుల నిర్వాహకులు డిఆర్‌ఎంను కలిసి తాము నిర్వహిస్తున్న షాపులను తమకే రెన్యువల్ చేయాలని కోరారు. ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉందని, దానిపై తానేమీ మాట్లాడలేనని అన్నారు. ముందుగా డిఆర్‌ఎంకు స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్ మొదలవలస రవి, రైల్వే చీఫ్ బుకింగ్ సూపర్‌వైజర్ శివశంకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ డిసిఎం ఎ.కె.త్రిపాఠి, ఎఇఎన్ బి.వి.ఎస్.మూర్తి, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ గణేష్ తాపా పాల్గొన్నారు.

ఆదాయ అభివృద్ధికి ప్రాధాన్యం

ప్రజాశక్తి- ఆమదాలవలస

గ్రామీణ ప్రాంతంలోని స్వయం శక్తి సంఘాల మహిళలకు అందిస్తున్న రుణాల్లో ఆదాయ అభివృద్ధికే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వైసిపి క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మండలంలోని జొన్నవలస క్లస్టర్‌స్థాయిలో మహిళాల సభ్యులకు మంగళవారం శిక్షణఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాలతో పాటు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలు తాము తయారు చేస్తున్న ఆహార ఉత్పత్తులతో పాటు, ఇతర ఉత్పత్తులనూ మార్కెటింగ్ చేయడానికి మంచి ప్యాకింగ్, డ్వాక్రా బ్రాండింగ్ తప్పనిసరని అన్నారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను పెంచుకోవడానికి, అవసరమైన మిషనరీస్ కొనుగోలు నిమిత్తం బ్యాంకుల అనుసంధానం, పిఎంఇ, జిపి స్కీమ్‌ల ద్వారా బ్యాంకు సబ్సిడీతో కూడిన రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి సంఘమూ తమ సొంత నిధులను ముందుగా వినియోగించుకొని, పంచ సూత్రాలు పాటిస్తూ, ఎ-గ్రేడ్‌లో ఉండాలన్నారు. గ్రామ సంఘం ద్వారా తక్కువ వడ్డీకి లభిస్తున్న స్త్రీనిధి రుణాలను బయోమెట్రిక్ విధానంలో పొందాలని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘాల సిసి రామప్పడు, క్లస్టర్ సిసి ఉమాలక్ష్మి, జొన్నవలస క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామ సంఘాల విఒఎలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిఎం కూర్మారావు

రాజకీయ లబ్ధి కోసమే టిడిపి విమర్శలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టిడిపి మహిళా నేతలు రాజకీయ లబ్ధి కోసమే జగన్మోహన్‌రెడ్డి, భారతమ్మపై విమర్శలు చేస్తున్నారని మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు చింతాడ మంజు అన్నారు. నరసన్నపేట వైసిపి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు.టిడిపి మహిళా అధ్యక్షులు వంగపూడి అనిత చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని పేర్కొన్నారు. చెప్పులు చూపించడం మాకు తెలుసని, ఒక చెప్పు మీద గ్గర ఉంటే, జతల కొలదీ మా దగ్గరా ఉన్నాయని ఘాటుగా విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తహశీల్దార్ వనజాక్షిపై దాడి చేశారని, అప్పుడు మీరు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మహిళల ఆత్మగౌరవం అంటూ మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు ఇప్పటికైనా మీ దగ్గర ఆధారాలు ఉంటే పోలీసులు ఫిర్యాదు చేస్తే జగన్ ప్రభుత్వంలో మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మహిళా రక్షణ కోసం దిశా చట్టం తీసుకొచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, నల్లి ఆశాదీపిక, బి.త్రివేణి, ఆర్.హేమావతి, సిహెచ్.మానస, సిహెచ్.రాణి, కె.ఆశాలత, పంగ కృష్ణవేణి, సావ, సాయితేజ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చింతాడ మంజు

పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి మేజరు పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. వారం రోజులుగా విధులు బహిష్కరించి 40 మంది పారిశుధ్య కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ కార్యాలయం ఆవరణలో గడుపుతూ వచ్చారు. తమకు కనీస వేతనం రూ.21 వేలు, బకాయి వేతనాలు చెల్లింపు, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించి ధర్నా చేపట్టారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి కూన వినోద్ కుమార్‌ను వివరణ కోరగా... కార్మికులకు రూ.వెయ్యి పెంచామని, అంతకంటె ఎక్కువ పెంచలేమని, ఇప్పటికే మిగతా మేజర్ పంచాయతీల కంటె అదనంగా ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికే విధులకు హాజరు కావాలని కార్మికులకు నోటీసు పంపించామని అన్నారు. కార్మికులు స్పందించలేదని, ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

నేడు స్పీకర్ సీతారాం పర్యటన

పొందూరు: మండలంలోని తాడివలసలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి శాసనసబ స్పీకర్ తమ్మినేని సీతారాం హాజరుకానున్నట్లు వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్ ఒక ప్రకటనల తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయాన్ని జిల్లా అటవీ శాఖ అధికారి (డిఎఫ్ఒ) నిషా కుమారి తన తల్లితో మంగళవారం సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి నిర్వహించే పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అనివేటి మండపంలో శేషవస్త్రాన్ని కప్పి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ సహాయకులు బి.ఎస్.చక్రవర్తి, అర్చకులు పాల్గొన్నారు.

చిత్రపటాన్ని స్వీకరిస్తున్న డిఎఫ్ఒ నిషాకుమారి

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

పోలాకి : సన్మానిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- పోలాకి

ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన సేవలే వారికి గుర్తింపునిస్తాయని బొద్దాం సర్పంచ్ బెండి శ్రీనివాసరావు, పోలాకి మండల పరిషత్ ఉపాధ్యక్షులు కలగదండు తాతారావు అన్నారు. మండలంలోని వనవిష్ణుపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అపూర్వ సేవలు అందించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కె.రాజారావు, శాసపు శివదేవిలను మంగళవారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొల్ల రాజారావు, ప్రధానోపాధ్యాయులు ఎం.అప్పారావు, బి.శ్రీనివాసరావు, కె.తాతారావు, ఉపాధ్యాయులు హేమలత, ఈశ్వరరావు పాల్గొన్నారు.

నందిగాం : మండలంలోని లఖిదాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఇందిరాభాయ్‌ని సిబ్బంది, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిలుకు కృష్ణారావు, ఉపాధ్యాయులు బాలక రామారావు, తులసీప్రసాద్, బెందాళం రత్నం, రంకిణి రామారావు, ప్రియదర్శిని, యాగాటి త్రినాథరావు, గోవిందరావు పాల్గొన్నారు.

బూర్జ : విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంపిడిఒ రవీంద్రబాబు అన్నారు. గృహ నిర్మాణశాఖ అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేసి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఎం.వి.రమణమూర్తిని మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి ఏగు రాజారావు, హౌసింగ్ డిఇ అప్పారావు, ఇన్‌ఛార్జి ఎఇ లక్ష్మీనారాయణ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, నిర్మల పాల్గొన్నారు.

సన్మానిస్తున్న తులసీదాస్‌రెడ్డి

మణికంఠకు సన్మానం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్థానిక స్వర్ణభారతి విద్యార్థి ఆసి మణికంఠ రైఫిల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అనేక పతకాలు సాధించారు. ఈ మేరకు విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి పాఠశాల ఆవరణలో మంగళవారం దుశ్శాలువ కప్పి సన్మానించి పతకాలను అందజేశారు. మణికంఠ 23వ రైఫిల్ అసోసియేషన్‌లో సభ్యులుగా చేరి అనేక పోటీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని అన్నారు. ఇంకా ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో స్వర్ణభారతి విద్యా సంస్థల కో-ఆర్డినేటర్ చాట్ల నీలిమ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాట్ల సుజాత, హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆశి గౌరీశంకర్‌రెడ్డి, బి.వాని, లీలాలక్ష్మి, సందాప, విజయలక్ష్మి, స్వేరా, డూపిని, అస్మిత, అనిత, సుశీల పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న బాధిత రైతులు

అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి

టెక్కలి : మండలంలోని చింతలగార రెవెన్యూ పరిధి సర్వే నంబరు 8/2లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్లను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం బాధిత రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతలగార గ్రామ రైతుల సమస్యలపై ఆందోళన చేపట్టి పోరాటాలు చేశామని అన్నారు. దీనిపై సబ్‌కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను రెవెన్యూ అధికారులు అమలు చేయడం లేదని అన్నారు. అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలకడం సమంజసం కాదన్నారు. సిపిఐ నాయకులు అనపాన షణ్ముఖరావు, యడ్ల గోపి, బాధిత రైతులు తిర్లంగి సత్యం, ఎస్.రామ్మూర్తి, ఆనందరావు, భాస్కరరావు, లక్ష్మణరావు, సురేష్ పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

ప్రతి కుటుంబ సంతోషమే లక్ష్యం

ఇచ్ఛాపురం: ప్రతి కుటుంబమూ సంతోషంగా ఉండడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ అన్నారు. మండలంలోని కేసుపురంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వానికి విధానాలకు తేడాను వివరించారు. కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ ఎస్.సుగుణ, దేవరాజ్, ఎంపిపి బోర పుష్ప, కంచిలి ఎంపిపి పి.దేవదాస్‌రెడ్డి, జెడ్‌పిటిసిఉప్పడ నారాయణమ్మ, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు పాల్గొన్నారు.

శాంతి ప్రదర్శన నిర్వహిస్తున్న క్రైస్తవులు

క్రైస్తవుల కొవ్వొత్తుల ప్రదర్శన

శ్రీకాకుళం అర్బన్ : మత సామరస్యం వర్ధిల్లాలి, క్రైస్తవులకు భద్రత కల్పించాలంటూ జిల్లా క్రిష్టియన్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరమ్ జిల్లా కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు నగరంలోని పాత బస్టాండ్ దరి పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరిగిన దాడులకు ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం శాంతియుత కొవ్వొతుల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గరికి అరుణ్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్ అల్లర్లను అరికట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యక్షులు ఒంపూరు రమేష్ మాట్లాడుతూ బిజెపి పాలనలో మైనార్టీలపై అధికంగా దాడులు జరుగుతున్నా యని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పైడి మోజేస్ రాజు, జాయింట్ సెక్రటరీ ఆర్.సాల్మన్‌రాజ్, కోశాధికారి ఎల్.రమేష్ పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

యూరియాను పంపిణీ చేస్తున్న నాయకులు

కవిటి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు దువ్వు కృష్ణారెడ్డి, సర్పంచ్ ప్రతినిధి కుమార్ మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని కపాసుకుద్దిలో రైతులకు మంగళవారం రాయితీపై యూరియా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అలాగే నెలవంక పంచాయతీలో రాయితీపై సుమారు 230 బస్తాల యూరియా అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కుమార్ మోహన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఇందు శేఖర్, వ్యవసాయ సహాయకుడు పూడి సాయికిరణ్ పాల్గొన్నారు.

కంకర అక్రమ రవాణాను నిలుపుదల చేయాలి

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సంతబొమ్మాళి పంచాయతీలో సర్వే నంబరు 287లో పంచాయతీ తీర్మానం లేకుండా పెద్దకొండ నుంచి కంకర అక్రమ రవాణాను జరుగుతుందని, దీనిని నిలుపదల చేయాలని సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డిని మంగళవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా కంకర రవాణా చేస్తున్న వారిని అడిగితే విశ్వసముద్రం గ్రూపు వారికి ఆర్డర్స్ ఉన్నాయని చెబుతున్నా రని అన్నారు. అడిగినందుకు తనపై తిరుగుబాటు చేస్తున్నారని వివరించారు. సంతబొమ్మాళి పేరు చెప్పగానే గుర్తుకొచ్చేది కొండ ఒక్కటే అని అన్నారు. అలాంటిది ఆ కొండనే లేకుండా చేస్తుంటే బాధగా ఉందని అన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మి

చాలా రకాల వణ్యప్రాణులు కొండలో నివాసం ఉంటున్నా యని, ఇలా కంకరను తీసుకువెళ్లడం ద్వారా అవి రాత్రి సమయంలో జన సంచారం ప్రాంతానికి వచ్చేస్తున్నాయని అన్నారు. వాటివల్ల ప్రజలు నిద్రలు లేక గడుపుతున్నార న్నారు. అలానే గ్రామమంతా మెయిన్ రోడ్డు పైనే ఉందని, స్కూళ్లు, ఆస్పత్రులు, సచివాలయాలు, మండల కార్యాలయాలు ఉండడంతో నిత్యం రద్దీగా ఉంటుందని అన్నారు. కంకర లారీలో మెయిన్ రోడ్డు నుంచి ఎక్కువసార్లు తిరగడం వల్ల ప్రజలు, విద్యార్థులు భయబ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. పంచాయతీ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ఈ కొండ లేకపోతే గ్రామమే లేదని అన్నారు. సంతబొమ్మాళి మండలంలో చాలా వరకు పోరంబోకు కొండలు ఉన్నాయ ని, అవి ఉపయోగం లేని కొండలని అన్నారు. వాటిని వదిలేసి సంతబొమ్మాళికి సమీపంలో ఉన్న కొండలపై పడడం సరికాదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంపిటిసి ప్రతినిధి శిమ్మ సోమేష్, సర్పంచ్ ప్రతినిధి కళింగ పట్నం అప్పారావు, అట్టాడ రమణ, వి.దుర్గారావు, మోహన రావు, నాగరాజు, లక్ష్మణ, సాయి, పాపారావు ఉన్నారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల సమితి అధ్యక్షునిగా సంతోష్

ధ్రువపత్రం అందుకుంటున్న సంతోష్‌కుమార్

ఆమదాలవలస : నియోజకవర్గ పంచాయతీరాజ్ ఉద్యోగుల సమితి అధ్యక్షుడిగా టి.సంతోష్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యాన మంగళవారం ఈ ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా వై.వనజాక్షి, ప్రధాన కార్యదర్శిగా కె.వి.రమణమూర్తి, సంయుక్త కార్యదర్శిగా కుప్పిలి గీత, కోశాధికారిగా యు.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్-1 అడవి రాముడు, జిల్లా కౌన్సిలర్-2 పి.అరుణను ఎన్నుకున్నారు. సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు పాటుపడతానని, వారి న్యాయమైన సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఉద్యోగుల ఉద్యోగోన్నతులు తదితర న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

ప్రకృతి వ్యవసాయం ముద్దు

కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రకృతి వ్యవసాయ సాగు ఉత్పత్తులతో ఆరోగ్యానికి మేలు కలుగుతుందని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కె.భాగ్యలక్ష్మి అన్నారు. పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో 95వ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి వ్యవస్థాపక దినోత్సవం మంగళవారంతో ముగిసింది. వివిధ మండలాల నుంచి 48 మంది రైతులు పాల్గొన్నారు. నాబార్డు సౌజన్యంతో ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా జీవ ప్రాజెక్టు కింద విజ్ఞాన

మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

యాత్రకు డెమో యూనిట్లను సందర్శించారు. అనంతరం చిరుధాన్యాల సాగు, ప్రకృతి వ్యవసాయం గురించి శాస్త్రజ్ఞులతో చర్చించి వివిధ అంశాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త ఎస్.నీలవేణి, మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్.బాలకృష్ణ, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి.హరికుమార్, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ సునీత పాల్గొన్నారు.

విత్తన కిట్లు తయారీ

కిట్లను తయారు చేస్తున్న సిబ్బంది

ఆమదాలవలస : మండలంలోని నిమ్మతొర్లాడలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యాన సీడ్ టు సీడ్ విత్తన కిట్లను మంగళవారం తయారు చేశారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవిరావు మాట్లాడుతూ వరి సాగు చేసే రైతుల పొలం గట్లపై వేసుకోవడానికి వీలుగా పలు రకాల కూరగాయల విత్తనాలను సేకరించి కిట్లను తయారు చేస్తున్నామని తెలిపారు. రైతుల పొలం గట్లపై వివిధ రకాల కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగానే పలు రకాల విత్తనాలను ప్యాకింగ్ చేశామని పేర్కొన్నారు. రైతులు వరి పంటతో పాటుగా పలు రకాల కూరగాయల విత్తనాలను గట్లపై వేసుకొని సాగుచేయడం వల్ల ఇంటి అవసరాలకు సరిపడా పోషకాల కూరగాయలు, కొంత అదనపు ఆదాయాన్నీ పొందవచ్చునని అన్నారు. ఈ విత్తనాల కిట్లలో వరి పంటలో ఉండాల్సిన పసుపు పల్లాలు, లింగాకర్షణ బుట్టలనూ సేకరించి సీటు సీడ్ కిట్లను రైతులకు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపం వల్లే రక్తహీనత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

బాల్యంలో 80 శాతం మంది పిల్లలు రక్తహీనతతో ప్రస్తుతం బాధపడుతున్నారని, అందులో బాలికల శాతమే ఎక్కువగా ఉందని గైనకాలజిస్టు డాక్టర్ సంపతిరావు శ్రీదేవి పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో రోటరీ క్లబ్, ఒబ్‌స్ట్రాటిక్స్ అండ్ గైనకాలజీ సొసైటీ సంయుక్తంగా మంగళవారం ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ హెమోగ్లోబిన్ ఒక ప్రొటీన్ అని, ఎర్ర రక్త కణాలకు అత్యంత అవసరమైన భాగమని పేర్కొన్నారు. శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను తీసుకువెళ్లడానికి, పంపిణీ చేయడానికి వాహనంగా ఉపయోగ పడుతుందని అన్నారు. రక్తహీనతలో ప్రధానంగా ఐరన్

ఐరన్ మాత్రలను అందజేస్తున్న డాక్టర్ శ్రీదేవి

లోపం వల్ల వస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థినులకు ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. సదస్సులో స్త్రీ, ప్రసూతి వైద్యులు మెట్ట సందీప్, డాక్టర్ నక్క విజయ్‌కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు గీతాశ్రీకాంత్, రోటరీ సెక్రటరీ బరాటం శ్రీనివాస్, షర్మిల, మోహనరావు పాల్గొన్నారు.

నగదును అందజేస్తున్న రాధాకృష్ణ

ప్రతిభకు పురస్కారం

మెళియాపుట్టి : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని సబ్బవరం సబ్ రిజిస్టర్ కంచరాన రోహన్ కుమార్ అన్నారు. మండలంలోని కరజాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దుప్పల ఆంజనేయ మూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వైద్యులు డాక్టర్ దుప్పల రాధాకృష్ణ ఈ ఏడాది పదిలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు మంగళవారం నగదు పురస్కారం అందజేశారు. ప్రథమ స్థానిక వాకాడ యుగంధర్‌కు రూ.25 వేలు, ద్వితీయస్థానం సాధించిన దాసరి తేజేశ్వరికి రూ.15 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లఖినాన వెంకటరావు, సర్పంచ్ బమ్మిడి పున్నయ్య, ఎంపిటిసి రవికుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆర్.రాజశేఖర్ దుప్పల విజయ్, బమ్మిడి జగన్నాథం, బమ్మిడి చక్రపాణి, శంకరాచార్య, మామిడి నరసింహమూర్తి నేమలపురి సోమేశ్వరరావు, వి.వెంకటరావు, బాలరాజు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న గౌతు శివాజీ

గౌతు శివాజీ పరామర్శ

పలాస : స్థానిక ప్రభుతాస్పత్రిలో చికిత్స పొందుతున్న మందస మండలం ముకుందపురానికి చెందిన తాతారావు, ఎ.భగీరథిలను మాజీ మంత్రి గౌతు శివాజీ మంగళవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యులతో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, పట్టణ అధ్యక్షుడు డి.నాగరాజు, టంకాల రవి శంకర్‌గుప్త, అంబటి కృష్ణమూర్తి ఉన్నారు.

గిరిజన గ్రామాల్లో స్ప్రేయింగ్

ప్రజాశక్తి- సీతంపేట

మండలంలోని ఆరోగ్య కేంద్రం పరిధిలో దోనుబాయి, కిల్లాడ, పెద్దపొల్ల, టిటికిపాయి తదితర గ్రామాల్లో మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహనరావు ఆధ్వర్యంలో స్ప్రేయింగ్ చేశారు. అనంతరం ఈ గ్రామాల్లో ఫాగింగ్ చేశారు. దోమలను నివారించడానికి ఫాగింగ్ పూర్తిస్థాయిలో చేశారు. యాంటీ లార్వా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి భాను ప్రతాప్ మాట్లాడుతూ రోగాలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గిరిజనులకు జ్వరాలపై సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. దోమతెరల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు.

తీర్థయాత్రకు వెళ్లి యువకుడు మృతి

ప్రజాశక్తి- నౌపడ

అనిల్‌రెడ్డి (ఫైల్)

కుటుంబ సభ్యులతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లిన సంతబొమ్మాళి మండలం పెద్దమర్రిపాడుకు చెందిన ఓ యువకుడు ట్రావెల్ బస్సు, లారీ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన తమిళనాడు రాష్ట్రం కోయంబొత్తూర్ ప్రాంతంలో హైవే పై ఈ నెల 16 అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. సంతబొమ్మాళి మండలం పెద్దమర్రిపాడుకు చెందిన జనపాన అనిల్ రెడ్డి (20) శ్రీకాకుళంలో డిప్లమా చదువుతున్నాడు. ఈ నెల 9న తల్లిదండ్రులు జగదీష్ రెడ్డి, హైమావతి, తమ్ముడుతో కలిసి రామేశ్వరం, షిరిడి యాత్రకు ఓ ప్రయివేటు ట్రావెల్ బస్సులో బయలుదేరి వెళ్లారు. షిరిడీ ప్రయాణం ముగిసాక తిరుగు ప్రమాణంలో తమిళనాడు రాష్ట్రం కోయంబొత్తూరు వద్ద ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న ట్రావెల్ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా డ్రైవర్ బ్రేక్ వెయ్యడంతో డ్రైవర్ పక్కనే గేర్ బాక్స్‌పై మొబైల్ ఛార్జింగ్ పెట్టుకోవడానికి వచ్చిన అనిల్ రెడ్డి బయటికి తూలిపోయి అదే బస్సు చక్రాల కింద పడి మృతి చెందాడు. అనుకోని సంఘటనతో కళ్లముందే కుమారుడు మృతి చెందడం తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా రోదించారు. స్వస్థలం పెద్దమర్రిపాడు అయినా వ్యాపార నిమిత్తం జగదీష్‌రెడ్డి కోటబొమ్మాళిలో నివాసం ఉంటున్నారు. పోస్టుమార్టం పూర్తి చేసిన అనంతరం మృతదేహాన్ని పెద్దమర్రిపాడుకు తరలించి మంగళవారం అంత్యక్రియలు పూర్తి చేశారు. పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్, మర్రిపాడు సర్పంచ్ కల్పన తదితరులు సంతాపం తెలియజేశారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

సచివాలయం ప్రారంభం

జి.సిగడాం : మండలంలోని జగన్నాథవలసలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాణాన చిన్నమ్మడు, సర్పంచ్ ప్రతినిధి బాణాన సూర్యనారాయణ, ఎంపిటిసి పెద్ది శ్రీనివాసరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్‌పిటిసి కాయల రమణ, పిఎసిఎస్ అధ్యక్షుడు ఎ.ప్రకాష్, ఎంపిడిఒ కె.నిశ్చల, తహశీల్దార్ పప్పల వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగిస్తున్న కమిటీ సభ్యులు

ఆక్రమణల తొలగింపు

ఇచ్ఛాపురం : పట్టణంలోని వరుసగా వక్ఫ్‌బోర్డు దర్గా స్థలాల ఆక్రమణ తొలగింపు ముమ్మరంగా సాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం హజరత్ యూసఫ్ తకియ దర్గాకు చెందిన స్థలాల్లో ఆక్రమణలను తొలగించారు. దర్గా అధ్యక్షులు ఈచ్ ఎం.అబ్దుల్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ సాధిక్ షేక్ ఆధ్వర్యాన కమిటీ సభ్యుల సహకారంతో బెల్లుపడలో సర్వే నంబరు 197/4లో ఉన్న ఆక్రమణలు తొలగించారు. సమగ్ర సర్వే చేయడానికి అనుకూలంగా జంగిల్ క్లియరెన్స్ చేపట్టి ప్రభుత్వం నిబంధనలతో కూడిన బోర్డులను పెట్టారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు అబ్దుల్ మనన్, ఇర్ఫాన్, మస్తాన్ షరీఫ్, ప్రేమ్ సర్తాజ్ ఖాన్, జాకిరు షరీఫ్, ఎండీ ఆలిం ఖాన్, జోహర్ ఖాన్ పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తం

వీరఘట్టం : మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వీటిని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు జి.ప్రదీప్ కుమార్, పి.ఉమామహేశ్వరి వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బం దితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తరచుగా గ్రామాలు సందర్శించాలన్నారు. ఎక్కడైనా జ్వరాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామస్తుల నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు.